# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2
# మాదిరి ప్రశ్నాపత్రం

సమయం : 2 1/2 గం॥

విద్యార్థి పేరు: ............................ విషయం : భౌతిక రసాయనశాస్త్రం

రోల్ నెంబర్ : ............................ . తరగతి : 8వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర I | వి.ప్ర II | వి.ప్ర III | వి.ప్ర IV | వి.ప్ర V | వి.ప్ర VI | వి.ప్ర VII | సబ్జెక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 8 | 4 | 2 | 2 | 2 | 1 | 1 | |
| గ్రేడు | | | | | | | | |

---

## 1. విషయావగాహన

1. ఒక వస్తువు స్థిర నిశ్చలతలో నుండడానికి కావలిసిన నియమాలు ఏవి?
2. జ్వరమాని నిర్మాణము, పనిచేయు విధానమును వివరింపుము?
3. అనుదైర్ఘ్య తరంగాలు, తిర్యక్ తరంగాల మధ్య బేధములు రాయుము?
4. సంగీత స్వరము, ధ్వనిల మధ్య తేడాలేమిటి?
5. క్రింది మూలకాల/సంయోగపదార్థాల సంకేతాలు / ఫార్ములాలు రాయుము?
   ఎ) సోడియం బి) సోడియం బై కార్బోనేట్ సి) పాదరసం డి) కాల్షియం కార్బోనేట్
6. నీటి కఠినత్వమును ఎలా తొలగిస్తారు?
7. సల్ఫర్ డయాక్సైడ్ యొక్క విరంజన చర్యను వివరించుము?
8. భౌతిక మార్పు, రసాయన మార్పు ల మధ్య 4 బేధములు రాయుము?

## 2. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం

9. ఒక యానకంలో ధ్వని తరంగాలు ప్రయాణించేటప్పుడు జరిగే మార్పులను రాయుము?
10. రాశి చక్రము గురించి తెలుసుకొనుటకు నీవు అడగదలుచుకున్న ప్రశ్నలు కనీసం 4 రాయుము?
11. పరిశ్రమలలో నీటిని శీతలీకరణిగా వాడుటకు కారణాలు ఏమై ఉండవచ్చు?
12. సల్ఫ్యూరిక్ ఆమ్లము యొక్క తయారీ, రసాయనచర్యలు, మరియు ఉపయోగాలు గురించి తెలుసుకొనుటకు నీవు అడగదలుచుకున్న ప్రశ్నలు కనీసం 4 రాయుము?

## 3. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు

13. ఆర్కిమెడిస్ సూత్రమును పేర్కొనుము? దీనిని నిరూపించుటకు ఒక ప్రయోగమును వివరించుము?

14. క్రింది పదార్థాలపై వేడిమి చర్యను గురించి తెలుసుకొనుటకు మీ ప్రయోగశాలలో నిర్వహించిన ప్రయోగాల ద్వారా నీవేమి గ్రహించావో రాయుము?
ఎ) జింక్ ఆక్సైడ్ బి) పొటాషియం నైట్రేట్ సి) అమ్మోనియం క్లోరైడ్ డి) కాపర్ కార్బోనేట్

## 4. సమాచార సేకరణ - ప్రాజెక్టు పనులు

15. "మనవిశ్వం" గురించి నీవు చేపట్టిన ఒక ప్రాజెక్టు గురించి క్లుప్తంగా వివరించుము?

16. మీ గ్రామము/ పట్టణములోని నీటి శుద్ధి విభాగమును సందర్శించినపుడు తాగునీటి అవసరం కోసం నీటినిశుద్ధి చేయు విధానమును గూర్చి నీవు గమనించిన అంశాలపై ఒక నివేదిక రాయండి?

## 5. బొమ్మలు గీయడం - నమూనాలు తయారుచేయడం

17. 'కాల్కరొని' కొలిమిని పటము సహాయముతో వివరించుము?

18. **పిప్పెట్ మరియు బ్యూరెట్ ల పటములను గీయుము?**

## 6. సౌందర్యాత్మక స్పృహ - ప్రశంస - విలువలు

19. సర్కస్‌లోని మనిషి తాడుపై నడుచునపుడు చేతిలో కర్రను పట్టుకొని నడవడం, లోహంతో తయారైన భారీ విమానం గాలిలో ఎగురుట వంటి విషయాలను గమనించినపుడు ఇటువంటివి సుసాధ్యం చేయడానికి కావలసిన శాస్త్ర నియమాలను, విజ్ఞానాన్ని అందించిన శాస్త్రవేత్తల కృషిని ఎలా అభినందిస్తావు?

## 7. జీవ వైవిధ్యం పట్ల సున్నితత్వం - నిత్యజీవిత అన్వయం

20. నీటి ఉపయోగాల గురించి చదివాము కదా! సహజ వనరైన ఈ నీటిని భవిష్యత్ అవసరాల దృష్ట్యా కాపాడుకోవడానికి నీవు ఎటువంటి సూచనలు చేస్తావు?

| భౌతిక రసాయన శాస్త్రములు – 8 వ. తరగతి | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| భారత్వ పట్టిక | | | | | | | | | | |
| సిలబస్ : డిశంబరు 2012 వరకు | | | | | | | | | | |
| క్ర.సం | పాఠం పేరు | నెల | విద్యాప్రమాణము | | | | | | | |
| | | | వి.ప్ర-I | వి.ప్ర -II | వి.ప్ర -III | వి.ప్ర -IV | వి.ప్ర -V | వి.ప్ర -VI | వి.ప్ర - VII | మొత్తము |
| 1 | మనవిశ్వం | జూన్ | | 1 | | 1 | | | | 2 |
| 2 | కొలతలు | జూలై | | | | | | | | |
| 3 | శుద్ధగతిక శాస్త్రం | ఆగష్టు | | | | | | | | |
| 4 | గతిశాస్త్రం | ఆగష్టు | | | | | | | | |
| 5 | గరిమనాభి | సెప్టెంబరు | 1 | | | | | 1 | | 2 |
| 6 | ప్రవాహిపీడనం | అక్టోబరు | | | 1 | | | | | 1 |
| 7 | ఉష్ణం | నవంబరు | 1 | | | | | | | 1 |
| 8 | తరంగాలు | నవంబరు | 1 | | | | | | | 1 |
| 9 | ధ్వని | డిశంబరు | 1 | 1 | | | | | | 2 |
| 10 | కాంతి | డిశంబరు | | | | | 1 | | | 1 |
| 11 | పదార్థాలపై వేడిమి చర్య | జూన్ | 1 | | 1 | | | | | 2 |
| 12 | సంకేతాలు –ఫార్ములాలు, సమీకరణాలు | జూలై | 1 | | | | | | | 1 |
| 13 | రసాయన మార్పులలో రకాలు | ఆగష్టు | | | | | | | | |
| 14 | రసాయన సంయోగ నియమాలు | సెప్టెంబరు | | | | | | | | |
| 15 | నీరు దాని సంయోగ పదార్థాలు | అక్టోబరు | 1 | 1 | | 1 | | | 1 | 4 |
| 16 | సల్ఫర్ దాని సంయోగ పదార్థాలు | నవంబరు | 1 | 1 | | | 1 | | | 3 |
| Total | | | 8 | 4 | 2 | 2 | 2 | 1 | 1 | 20 |